# GUEST LECTURE

ON

# AADHUNIKA SAHITYA PRAKRIYALU-PRAYOJANAMU

27-07-2022

CONDUCTED BY

# TELUGU DEPARTMENT

Aims & Objectives:

పాఠ్యాంశాలను ఇతర కళాశాలల్లో పని చేసే నిపుణులైన అధ్యాపకులతో గాని, అనుభవజ్ఞులైన విశ్రాంత అధ్యాపకులతో గాని చెప్పించడం వల్ల భిన్న కోణాల నుండి వాటిని అర్థం చేసుకొనే అవకాశం విద్యార్థులకు కలుగుతుంది. ఆ కారణంగా రెండవ సెమిస్టరు విద్యార్థినులకు ఆధునిక సాహిత్య ప్రక్రియలు- ప్రయోజనము అనే అంశం మీద అతిథి ఉపన్యాసము ఏర్పాటు చేయడం జరిగింది.

REPORT:

27-07-2022 మధ్యాహ్నం 2 గంటలకు virtual class room లో ఆధునిక సాహిత్య ప్రక్రియలు-ప్రయోజనము అనే అంశం మీద అతిథి ఉపన్యాసము ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి సి.హెచ్. రమణమ్మ గారు అధ్యక్షత వహించారు. ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ భిన్న కోణాల నుండి పాఠ్యాంశాలను అర్థం చేసుకోవడానికి అతిథి ఉపన్యాసాలు ఉపయోగపడుతాయన్నారు. అతిథిగా విచ్చేసిన విశ్రాంత అధ్యాపకులు, ప్రముఖ కవి, విమర్శకులు డా. బీరం సుందరరావుగారు ఆధునిక సాహిత్య ప్రక్రియలైన వచన కవిత్వం, కథానిక, నవల, విమర్శలను గురించి, వాటి ప్రయోజనాన్ని గురించి సోదాహరణంగా వివరించారు. కార్యక్రమంలో తెలుగు అధ్యాపకురాలు డా. నల్లపనేని విజయలక్ష్మి పాల్గొన్నారు. కార్యక్రమంలో 83 మంది విద్యార్థినులు పాల్గొన్నారు.

OUTCOME:

విద్యార్థినులకు ఆధునిక సాహిత్య ప్రక్రియలైన వచన కవిత్వం, కథానిక, నవల, నాటకం, విమర్శలను గురించి, వాటి ప్రయోజనాన్ని గురించి చక్కని అవగాహన కలిగింది.


VIRTUAL CLASS ROOM
తెలుగు విభాగము
Guest Lecture
GPS Map Camera
Lat 15.828722, Long 80.350830
07/27/2022 02:13 PM



# TELUGU BHASHA DINOTSAVAM

# PHOTO EXHIBITION

ON

## POETS AND THEIR WORKS

29-08-2022

CONDUCTED BY

# TELUGU DEPARTMENT

Aims & Objectives:

తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలుగులోని ప్రాచీన, ఆధునిక కవులు, వారి రచనలు, జీవిత విశేషాలను గురించి విద్యార్థినులకు పూర్తి అవగాహన కలిగించడం లక్ష్యంగా కవులు, వారి రచనలకు సంబంధించిన ఫోటో ఎక్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగింది.

REPORT:

29-08-2022 ఉదయం 11 గంటలకు MANA T.V room లో తెలుగు కవులు – వారి జీవిత విశేషాలు అనే అంశం మీద ఫోటో ఎక్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగింది. కళాశాలలోని బి.ఏ, బి.కాం, బి.ఎస్.సి మొదటి సంవత్సరం విద్యార్థినులు 50 మంది కవులకు సంబంధించిన ఫోటోలు, వారి జీవిత విశేషాలను సేకరించి ఫోటో ఎక్జిబిషన్ ఏర్పాటు చేశారు. కళాశాలలోని మిగిలిన విద్యార్థినులు ఎంతో ఉత్సాహంగా ఫోటో ఎక్జిబిషన్ చూసి కవుల వివరాలు తెలుసుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.సి.హెచ్. రమణమ్మ గారు విద్యార్థినులను అభినందించారు. గిడుగు రామమూర్తి గారికి నివాళులు అర్పించారు. తెలుగు విభాగాధిపతి డా. నల్లపనేని విజయలక్ష్మి గిడుగు రామమూర్తి పంతులుగారు వ్యావహారిక భాషోద్యమాన్ని నడిపిన తీరును, సవరల భాషకు ఆయన చేసిన సేవలను వివరించారు. కళాశాల IQAC Co-ordinator డా. రత్నేశ్వరరావు గారు, ఇతర అధ్యాపకులు కూడా ఫోటో ఎక్జిబిషన్ చూసి విద్యార్థినులను ఆశీర్వదించారు. ప్రభుత్వ బాలికల కళాశాల విద్యార్థినులు కూడా వచ్చి ఫోటో ఎక్జిబిషన్ చూసి కవుల వివరాలను తెలుసుకున్నారు.


OUTCOME:


ఈ కార్యక్రమ నిర్వహణ వల్ల విద్యార్థినులకు ప్రాచీన, ఆధునిక కవులను గురించి, వారి రచనలు, జీవిత విశేషాలను గురించి చక్కని అవగాహన కలిగింది.





GPS Map Camera
Chirala, AP, India
High School Road, Paparajuthota,
Lat 15.828351, Long 80.350726
08/29/2022 11:29 AM
Indoor Stadium
Maps


GPS Map Camera
Chirala, AP, India
High School Road, Paparajuthota,
Lat 15.828374, Long 80.350722
08/29/2022 11:54 AM
Indoor Stadium
Maps


దేవరకొండ బాల గంగాధర్ తిలక్


GPS Map Camera
Indoor Stadium
Maps
Chirala, AP, India
High School Road, Paparajuthota,
Lat 15.828370, Long 80.350729
08/29/2022 12:45 PM


GPS Map Camera
Chirala, AP, India
High School Road, Paparajuthota,
Lat 15.828384, Long 80.350758
08/29/2022 12:45 PM


GPS Map Camera
Chirala, AP, India
High School Road, Paparajuthota,
Lat 15.828357, Long 80.350758
08/29/2022 12:46 PM

# EXTENSION ACTIVITY

ON

# MORAL VALUES

16-09-2022

CONDUCTED BY

# TELUGU DEPARTMENT

Aims & Objectives:

కళాశాలలోని విద్యార్థినులకు నైతిక విలువలను, లోకరీతిని బోధించే శతక పద్యాలను, కథలను నేర్పించడం, వాటిని ఇతర స్కూల్స్ లో చదువుకునే విద్యార్థినులకు నేర్పించడం, వారికి మానవీయ విలువలను, నైతిక విలువలను, లోకరీతిని బోధించడం, తద్వారా గొప్ప సమాజాన్ని రూపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్నిరూపొందించడం జరిగింది.

REPORT:

కళాశాలలోని విద్యార్థినులకు గత పది నెలలుగా శతక పద్యాలను నేర్పించడం జరిగింది. వారు ప్రతిరోజు అసెంబ్లీలో ఒక పద్యాన్ని వినిపించి దాని భావాన్ని వివరించి విద్యార్థులలో మానవీయ విలువలను, నైతిక విలువలను పెంపొందిస్తున్నారు. అదే విధంగా ఇతర స్కూల్స్ లో చదువుకునే విద్యార్థులకు కూడా నేర్పిస్తే బాగుంటుందనే ఉద్దేశ్యంతో ప్రక్కనే ఉన్న శ్రీ నూనె రంగనాయకులు & పానకాలు పురపాలక ఉన్నత పాఠశాలలో సంప్రదించడం జరిగింది. పాఠశాల హెడ్ మాస్టారు గారి అనుమతితో 01-04-2022 న పాఠశాలలో ఆరవ, ఏడవ తరగతి విద్యార్థులకు శతక పద్యాలను నేర్పించడం, చక్కని కథలను చెప్పడం ద్వారా వారికి నైతిక, మానవీయ విలువలను బోధించడం జరిగింది. పాఠశాల హెడ్ మాస్టారు గారు, తెలుగు ఉపాధ్యాయులు మన విద్యార్థినులను ఎంతగానో మెచ్చుకోవడమే కాక, తరువాతి విద్యా సంవత్సరంలోనూ ఈ కార్యక్రమాన్ని కొనసాగించవలసిందిగా కోరారు. వారి కోరిక మేరకు కార్యక్రమాన్ని కొనసాగించడం జరిగింది.

16-09-2022న పాఠశాలలోని ఆరవ తరగతి విద్యార్థులకు శతక పద్యాలను నేర్పించడం, చక్కని కథల ద్వారా నైతిక విలువలను నేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో

జె. కీర్తి, I B.Sc (B.H.C), సి.హెచ్. వినీల, I B.Sc (B.H.C), జి.పద్మిని, I B.Sc (B.Z.C), ఎ. గీతాంజలి I B.Com (Gen) పాల్గొన్నారు. 30 మంది విద్యార్థులు హాజరయ్యారు.

OUTCOME:

విద్యార్థినులలో కార్యక్రమ నిర్వహణా సామర్థ్యం, బోధనా సామర్థ్యం, వ్యక్తీకరణ నైపుణ్యాలు అభివృద్ధి చెందాయి. పాఠశాల విద్యార్థులు చక్కని విలువలను నేర్చుకున్నారు.




ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల
తెలుగు విభాగము


యార్లగడ్డ అన్నపూర్ణాంబ
ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల
చీరాల, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్.
తెలుగు విభాగము
GPS Map Camera
Chirala, AP, India
Paparajuthota, Chirala, 523155,
Lat 15.826854, Long 80.349880
09/16/2022 03:27 PM
Maps


GPS Map Camera
Chirala, AP, India
Paparajuthota, Chirala, 523155,
Lat 15.826864, Long 80.349918
09/16/2022 03:48 PM


యార్లగడ్డ అన్నపూర్ణాంబ
ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల
చీరాల, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్.
తెలుగు విభాగము
GPS Map Camera
Chirala, AP, India
Paparajuthota, Chirala, 523155,
Lat 15.826874, Long 80.349906
09/16/2022 03:50 PM

# GURAJADA JAYANTHI

(21-09-2022)

Celebrated by

TELUGU DEPARTMENT

Aims & Objectives:

సంఘ సంస్కరణోద్యమాన్ని, వ్యావహారిక భాషోద్యమాన్ని రెండు భుజాల మీద మోస్తూ ఆధునిక తెలుగు సాహిత్యానికి మార్గదర్శిగా నిలిచిన నవయుగ వైతాళికుడు, యుగకర్త గురజాడ అప్పారావు. అటువంటి గొప్ప వ్యక్తిని, ఆయన రచనలను విద్యార్థులకు పరిచయం చేయడం వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదకారి అవుతుందని భావించి గురజాడ జయంతిని నిర్వహించడం జరిగింది.

REPORT:

21-09-22 సాయంత్రం 4 గంటలకు virtual class room లో గురజాడ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి సి.హెచ్. రమణమ్మ గారు అధ్యక్షత వహించారు. ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ ఆధునిక మహిళ చరిత్రను పునర్లిఖిస్తుంది అన్న గురజాడ మాటలను ప్రస్తావించి, ఆయన కన్యాశుల్కం నాటకం వ్రాయడానికి కారణమైన పరిస్థితులను, ఆ నాటకం ద్వారా సమాజంలో వచ్చిన మార్పును వివరించారు. తెలుగు అధ్యాపకులు డా. నల్లపనేని విజయలక్ష్మి మాట్లాడుతూ ముత్యాలసరాలు ఛందస్సు రూపకల్పనతో ఆయన తెలుగు కవిత్వాన్ని నూతన మార్గం వైపుకు మళ్లించారన్నారు. కథ, కవిత, నాటకం – ఇలా ఏ ప్రక్రియలో రచనలు చేసినా సంఘ సంస్కరణ ప్రధాన ఉద్దేశంగానే ఆయన రచనలు చేశారని సోదాహరణంగా వివరించారు. కార్యక్రమంలో 26 మంది విద్యార్థినులు పాల్గొన్నారు.

OUTCOME:

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులకు గురజాడ గురించి, సంఘ సంస్కరణోద్యమానికి, వ్యావహారిక భాషోద్యమానికి దన్నుగా ఆయన చేసిన రచనలను గురించి అవగాహన ఏర్పడింది.




ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల
చీరాల, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్.
తెలుగు విభాగము
21-09-2022
గురజాడ జయంతి


ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల
తెలుగు విభాగము
GPS Map Camera
Chirala, AP, India
High School Road, Paparajuthota,
Lat 15.828623, Long 80.350919
09/21/2022 02:50 PM

# C.P BROWN JAYANTHI

(10-11-2022)

Celebrated by

TELUGU DEPARTMENT

Aims & Objectives:

తెలుగు సాహిత్యానికి విశిష్ట సేవ చేసిన ఆంగ్లేయులను స్మరించుకోవడం మన కర్తవ్యం. ఉద్యోగ బాధ్యతల్లో భాగంగా తెలుగు ప్రాంతానికి వచ్చినప్పటికీ తెలుగు భాష మీద, తెలుగు సాహిత్యం మీద అభిమానంతో సేవ చేసిన మహనీయుడు సి.పి.బ్రౌన్. ఆంధ్ర భాషోద్ధారకుడిగా గౌరవించబడిన మహానుభావుడు. వేమన, సుమతీ శతకాలతో పాటు పల్నాటి యుద్ధం వంటి చారిత్రక కావ్యాలను పరిష్కరింపజేసి ప్రచురించారు. నన్నయ, తిక్కన, గౌరన, శ్రీనాథుడు, పోతన, పెద్దన, రామరాజభూషణుడు మొదలైన కవుల కావ్యాలను సైతం పరిష్కరింపజేసి ప్రచురించారు. బ్రౌన్ లేకపోతే తెలుగు సాహిత్యం మరో వందేళ్ళు వెనుకబడి ఉండేది అన్నది విమర్శకుల నిశ్చితాభిప్రాయం. అటువంటి బ్రౌన్ గురించి విద్యార్థినులకు తెలియజెప్పడం ఈ కార్యక్రమం యొక్క ప్రధానోద్దేశ్యము.

REPORT:

10-11-2022 మధ్యాహ్నం 3 గంటలకు virtual class room లో సి.పి. బ్రౌన్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి సి.హెచ్. రమణమ్మ గారు అధ్యక్షత వహించారు. తెలుగు-ఇంగ్లీషు, ఇంగ్లీషు-తెలుగు, మిశ్ర భాషా నిఘంటువులు, జిల్లా నిఘంటువు, లిటిల్ లెక్సికన్ ల రూపకల్పన చేసిన మహానుభావుడు బ్రౌన్ అని ఆయన తెలుగు భాషకు చేసిన సేవలను కీర్తించారు. బ్రౌన్ డిక్షనరీ ఇప్పటికి కూడా ప్రామాణికమేనని వారు అన్నారు. తెలుగు అధ్యాపకులు డా. నల్లపనేని విజయలక్ష్మి మాట్లాడుతూ బ్రౌన్ లేకపోతే వేమన పద్యాలు మనకు మిగిలేవి కావు అన్నారు. బ్రౌన్ వాటిని వెలికితీసి ప్రచురించడమే కాకుండా ఆంగ్లంలోకి అనువదించి వాటికి ఖండాంతర ఖ్యాతిని కల్పించారన్నారు. తన కాలాన్ని, ధనాన్ని తెలుగు భాషా సాహిత్యాల కోసం వెచ్చించిన బ్రౌన్

ప్రాతః స్మరణీయుడు అన్నారు. బ్రౌన్ జీవితం, రచనలకు సంబంధించిన youtube videoను విద్యార్థినులకు ప్రదర్శించడం జరిగింది. కార్యక్రమంలో 59 మంది విద్యార్థినులు పాల్గొన్నారు.

OUTCOME:

తెలుగు భాష మాతృభాష కానప్పటికీ ఆ భాషను నేర్చుకోవడమే కాక ఆ భాషా సాహిత్యాలకు ఎనలేని సేవలు చేసిన బ్రౌన్ గురించి తెలుసుకోవడం వల్ల తమ మాతృభాష అయిన తెలుగును, తెలుగు సాహిత్యాన్ని కాపాడుకోవలసిన బాధ్యత తమందరిదీ అని విద్యార్థినులు గుర్తించారు.

